539) సామంతం

ప॥ ఇతర మేదియు లేదు యెఱగ మింతేకాని । రతికెక్కే పనులెల్లా రామచంద్రుడే పో ॥

చ॥ ధనమై చేరేవాడు దైవమై కాచేవాడు । మనసులో దలచేటిమాధవుడే ।
మునుకొన్నగ్రామములై ముందరనుండేవాడు । కొననాలుకమీదటి గోవిందుడే పో ॥

చ॥ తల్లియై పెంచేవాడు తండ్రియై పుట్టించేవాడు । వెల్లవిరిదాగొలిచే విష్ణుమూరితి ।
ఇల్లాలై సుఖమిచ్చి యెంచ బుత్రులైనవాడు । చెల్లుబడి దా మొక్కేటిచేతిపై శ్రీహరియే ॥

చ॥ దేహమై వుండేటివాడు దినభోగమైనవాడు । యీహల శ్రీవేంకటేశు డితడొక్కడే ।